## 8న భూత్పూర్‌లో ధార్మిక సదస్సు

మహబూబ్‌నగర్‌టౌన్, జూలై 3 : జిల్లాలోని భూత్పూర్ మండల కేంద్రంలోని జామియా మజీద్ ఆవరణలో ఈనెల 8వ తేదీన ధార్మిక సదస్సు నిర్వహిస్తున్నట్లు జజ్మే కాజ్మీయ ధార్మిక సభ నిర్వహిస్తున్నట్లు కాజ్మీయ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జహంగీర్‌పాషాఖాద్రీ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ధార్మిక వేత్త హజ్రత్ అల్లమా సయ్యద్ అలే ముస్తఫా ఖాద్రీ హాజరుకానున్నట్లు తెలిపారు. వీరితో పాటు మతపెద్దలు మౌలానా అబీద్ హుస్సేన్ ఖాద్రీ, మౌలానా ఇష్తేకార్ ఖాద్రీ సందేశం ఇస్తారని తెలిపారు. రాత్రి ఇషానమాజ్ అనంతరం సదస్సు ప్రారంభమవుతుందని, జిల్లాలో ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో అసాద్‌ఖాద్రీ, రఫీ, అక్తర్, అలీం, రహీం పాల్గొన్నారు.

## టీసీసీ అర్హుల జాబితా విడుదల

పాలమూరు, జూలై 3 : టీసీసీ ఫిబ్రవరి–2023 పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థుల వివరాలు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంచినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ సోమవారం ప్రకటనలో తెలిపారు. సంబంధిత అభ్యర్థులు ఆ పాస్ సర్టిఫికెట్స్ పొందుటకు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

## విద్యార్థుల హాజరు శాతం తగ్గకుండా చూడాలి

మహ్మదాబాద్, జూలై 3 : ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థుల హాజరు శాతం తగ్గకుండా చూడాలని మండల విద్యాధికారి వెంకటయ్య తెలిపారు. సోమవారం మండలంలోని బొమ్మికుంటతండా, వెంకట్‌రెడ్డిపల్లి, కంచన్‌పల్లి గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలలను ఆయన సందర్శించారు. పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలన్నారు. వెంకట్‌రెడ్డిపల్లిలో విద్యార్థుల హాజరు శాతం పూర్తిగా పడిపోయిందని అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహాలక్ష్మి, జనార్దన్‌రెడ్డి, వేణుగోపాల్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కోయిలకొండ, జూలై 3 : గ్రామంలో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ నరేశ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించి గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గణేశ్, ఏఎన్‌ఎం అన్నపూర్ణ పాల్గొన్నారు

## మొక్కలను సిద్ధం చేయాలి

బాలానగర్, జూలై 3 : హరితహారం కార్యక్రమానికి నర్సరీల్లో మొక్కలను సిద్ధం చేయాలని ఎంపీడీవో కృష్ణారావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా కమ్యూనిటీ గుంతల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. సమావేశంలో అధికారులు, కార్యదర్శులు, ఎస్ సిబ్బంది ఉన్నారు.

## ఉపాధ్యాయుడికి అవార్డు

నవాబ్‌పేట, జూలై 3 : మండలంలోని యన్మన్‌గండ్ల ఉన్నత పాఠశాలకు చెందిన భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీధర్ విద్యావిభాగంలో విశేష సేవలందించినందుకు గానూ ప్రైడ్ ఆఫ్ ఇండియా అవార్డుకు ఎంపికయ్యాడు. సోమవారం హైదరాబాద్‌లోని పార్క్ హయత్ హోటల్‌లో రౌండ్ టేబుల్ ఆఫ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీధర్‌ను ఈ అవార్డుకు ఎంపిక చేశారు.

## విద్యార్థులతో వెట్టిచాకిరి

మిడ్జిల్, జూలై 3 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 15 రోజులుగా విద్యార్థులతో వెట్టిచాకిరి చేయించడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల ఆవరణలో తాగేందుకు తాగునీటి వసతి ఉన్నా ఫిల్టర్ వాటర్ కోసం ఉపాధ్యాయులు నిత్యం విద్యార్థులతో 20 లీటర్ల వాటర్ క్యాన్లతో నీటిని తెప్పిస్తున్నారు. విష యం తెలిసిన విద్యార్థుల తల్లిదండ్రులు


నీళ్ల బాటిల్‌ను మోస్తున్న విద్యార్థులు

చదువుకునేందుకు పిల్లలను బడికి పంపిస్తే వారితో వెట్టిచాకిరి చేయించడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై పాఠశాల హెచ్‌ఎం రవికుమార్‌ను వివరణ కోరగా మధ్యాహ్న సమయంలో తనకు తెలియకుండా నీళ్లు తెప్పించారో తెలుసుకొని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. మళ్లీ ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

# తెలంగాణలోనే ఆలయాల అభివృద్ధి

- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి
- 45 దేవాలయాలకు ప్రొసీడింగ్ అందజేత

దేవరకద్ర, జూలై 3 : తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఆలయాలు ఎంతో అభివృద్ధి చెందయని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 45 దేవాలయాలు దూపధీ పనైవేద్యం కింద మంజూరు కావడంతో ఎమ్మెల్యే వాటికి సంబంధిత ప్రొసీడింగ్‌లను పూజారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణలో దేవాలయాలకు పూర్వవైభవం వచ్చిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి, తాసీల్దార్ జ్యోతి, ఎంపీపీ రమాదేవి, జెడ్పీటీసీ ఇంద్రయ్య సాగర్, నాయకులు నర్సింహారెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, శివానంద్, శ్రీకాంత్, భాస్కర్‌రెడ్డి, కొండారెడ్డి ఉన్నారు.


దేవరకద్ర : చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆల


మూసాపేట : ఎల్‌వోసీని అందజేస్తున్న ఎమ్మెల్యే ఆల

### రైతన్న సంక్షేమానికి పెద్దపీట

రైతన్న సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేసి రైతులకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని హజిల్లాపూర్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త, రైతు లక్ష్మయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గ్రామంలోని మృతుడి ఇంటికి వెళ్లి రైతుబీమా చెక్కు రూ.5లక్షలు, బీఆర్‌ఎస్ కార్యకర్త ఉండడంతో పార్టీ ఇన్సూరెన్స్ రూ.2లక్షలు మొత్తం రూ.7లక్షల చెక్కును మృతుడి భార్య నర్సమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రమాదేవి, సర్పంచ్ బుచ్చిరెడ్డి, సహకర సంఘం అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు నర్సింహారెడ్డి, నాయకులు శ్రీకాంత్ యాదవ్, భాస్కర్, ప్రభాకర్‌గౌడ్ ఉన్నారు.

### బాధిత కుటుంబాలకు పరామర్శ

భూత్పూర్, జూలై 3 : మండలంలోని పోతులమడుగులో సోమవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఇటీవల బోయిని ఊశన్న అనారోగ్యంతో మరణించాడు. ఎమ్మెల్యే ఆ కటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా ఆదివారం రాత్రి గుండెపోటుతో మరణించిన సలికెలాపురం సుధాకర్‌రెడ్డి మరణించగా సుధాకర్‌రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, మత్స్య సహకార సంఘం జిల్లా ఇన్‌చార్జి సత్యనారాయణ, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు నర్సింహాగౌడ్, కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి, రమేశ్‌నాయక్, వెంకటేశ్ పాల్గొన్నారు.

### ఎల్‌వోసీ అందజేత

మూసాపేట, జూలై 3 : కష్టాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని జానంపేట గ్రామానికి చెందిన నర్సింహులు హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. మెరుగైన వైద్యం కోసం సీఎంసహాయనిధికి దరఖాస్తుకున్నాడు. సీఎంసహాయం నిధి నుంచి రూ.3 లక్షల ఎల్‌వోసీని మంజూరుకాగా ఆ ఎల్‌వోసీని సోమవారం బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆల అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్, శివరాములు, ఎంపీటీసీలు ఆంజనేయులు, వెంకటయ్య, మల్లయ్యలు ఉన్నారు.

## హాల్ నిర్మాణానికి భూమిపూజ

జడ్చర్లటౌన్, జూలై 3 : మున్సిపాలిటీలోని 17వ వార్డులోని భక్తమార్కండేయ ఆలయ ఆవరణలో కమిటీ హాల్ నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి భూమిపూజ చేశారు. గురుపౌర్ణమి సందర్భంగా మొదటగా ఆమె శివుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కమిటీ హాల్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. మున్సిపాలిటీలోని 16, 17వ వార్డుల్లో డ్రైనేజీ పనులను పరిశీలించారు. ఇటీవల కూలిన ఇంటి ప్రహరీని జేసీబీతో పక్కకు తీయించారు. 25వ వార్డులో డ్రైనేజీలు, రోడ్లను పరిశీలించారు. 3వ వార్డులో నీటి సరఫరాను గురించి కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. 21వ వార్డులో నూతనంగా నిర్మిస్తున్న ఫీర్ల మసీదు పనులను పరిశీలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చైతన్య, సతీశ్‌కుమార్, లత, మున్సిపల్ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ సహకరించాలి

నవాబ్‌పేట, జూలై 3 : మండలంలోని కాకర్లపహాడ్ ప్రభుత్వ పాఠశాల స్థాయి పెంపునకు గ్రామంలోని అన్ని వర్గాల వారు సహకరించాలని మండల విద్యాధికారి రాజునాయక్ కోరారు. మండలంలోని కాకర్లపహాడ్ గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల స్థాయిని 8వ తరగతి వరకు అప్‌గ్రేడేషన్ చేసిన సందర్భంగా సోమవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంఈవో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కాకర్లపహాడ్ గ్రామ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను బట్టి ప్రతి ఏడాది స్థాయిని పెంచుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సంతోష్‌రెడ్డి, సర్పంచ్ జంగమ్మ, జీహెచ్‌ఎంలు దశరథ్‌నాయక్, వెంకటేశ్వరమ్మ, ఎస్‌ఎంసీ చైర్మన్ గోపాల్, హెచ్‌ఎం శ్రీనివాస్, సీఆర్పీ జనార్దన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కల్యాణం.. కమనీయం..

పాలమూరు, జూలై 3 : మన్యంకొండ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం పౌర్ణమి సందర్భంగా లక్ష్మీవేంకటేశ్వరస్వామి వారి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మధుసుదన్‌కుమార్, ఈవో శ్రీనివాసరాజు, ఆలయ అర్చకులు, పర్యవేక్షకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ

జడ్చర్లటౌన్, జూలై 3 : మండలంలోని కోల్‌బాయి తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్కులు, బ్యాగులను పంపిణీ చేశారు. మాచనపల్లి మల్లు దేవేందర్‌రెడ్డి జ్ఞాపకార్థం అతని కుటుంబసభ్యులు రాజేశ్‌రెడ్డి, సాహితీ సోమవారం పాఠశాలలో 22 మంది విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, బ్యాగులు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మాధవి, సర్పంచ్ స్వరూప, ఉపసర్పంచ్ తిరుపతయ్య, గంగాపూర్ పాఠశాల కాంప్లెక్స్ ఇన్‌చార్జి హెచ్‌ఎం లక్ష్మణ్, పీఆర్టీయూ మండలాధ్యక్షుడు సత్యనారాయణ, విద్యార్థులు, పాల్గొన్నారు.

## గుట్టలపై పూర్తి హక్కు కల్పించాలి

దేవరకద్ర, జూలై 3 : గ్రామ సమీపంలో ఉన్న గుట్టలపై వడ్డెరలకు పూర్తి హక్కులు కల్పించాలని వడ్డెర సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి అన్నారు. సోమవారం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన వడ్డెర సంఘం సమావేశంలో అయన మాట్లాడుతూ వడ్డెరాలను ఎస్టీ జాబితాలో చేర్చాలన్నారు. వడ్డెరాలకు హైదరాబాద్ ఉప్పల్‌లో ఒక ఎకార స్థలం, కోటి రూపాయలు కేటాయించినందుకు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు, నాయకులు భూమయ్య, శ్రీశైలం, మహేందర్, రాజు, మల్లేశ్, నర్సింహ పాల్గొన్నారు.

## సాంఘిక దురాచారాలపై అవగాహన సదస్సు

పాలమూరు, జూలై 3 : మహబూబ్‌నగర్ మండలం దివిటిపల్లిలో సోమవారం సురక్ష పోలీసు కళాబృందంచే ఎస్పీ సూచనల మేరకు గ్రామస్తులకు సాంఘిక దురాచారాలపై సామాజిక అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. వాటిలో భాగంగా రోడ్డు ప్రమాదాలు, బాల్యవివాహాలు, హత్యలు, ఆత్మహత్యలు, లైంగిక వేధింపులు, ప్రేమపేరుతో వంచనలు వివిధ సామాజిక రుగ్మతలపై గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ జరీనాబేగం, ఎంపీటీసీ, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, అంగన్‌వాడీ టీచర్, ఆశ వర్కర్లు, రూరల్ పోలీస్ బృందం పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

జడ్చర్లటౌన్, జూలై 3 : మున్సిపాలిటీలోని శాంతినగర్‌కాలనీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ముంతాజ్‌అలీ(50) హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. జడ్చర్ల ఎస్సై లెనిన్ తెలిపిన కథనం మేరకు పట్టణంలోని శ్రీరాంనగర్‌కాలనీకి చెందిన ముంతాజ్‌అలీ ఆదివారం రాత్రి కూరగాయల మార్కెట్ నుంచి ఇంటికి వెళ్తుండగా శాంతినగర్‌కాలనీ వద్ద ఓ ద్విచక్రవాహనం ఢీకొన్నది. దీంతో ముంతాజ్‌కు బలమైన గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు గుర్తించి క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని దవాఖానకు తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌లోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం ముంతాజ్‌అలీ మృతిచెందాడు. మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## బాలిక అదృశ్యం

మూసాపేట, జూలై 3 : మండలంలోని వేముల గ్రామానికి చెందిన 17 సంవత్సరాల ఓ బాలిక కనిపించడంలేదని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు మూసాపేట పోలీస్‌స్టేషన్ ఇన్‌చార్జి హెడ్‌కానిస్టేబుల్ శివారెడ్డి తెలిపారు. ఆయన కథనం మేరకు బాలిక తల్లిదండ్రులు వేర్వేరు పనులు చేసుకోవడానికి వెళ్లారు. సాయంత్రం తిరిగి ఇంటికి వచ్చే సరికి కూతురు కనిపించకపోవడంతో చుట్టుపక్కల వారిని, గ్రామంలో ఆరా తీశా రు. అయినా ఎలాంటి సమాచారం లభించకపోవడంతో తండ్రి ఫిర్యాదు మేరకు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## బొలేరో బోల్తా

మూసాపేట(అడ్డాకుల), జూలై 3 : మండలంలోని శాఖాపూర్ జాతీయ రహదారిపై బొలేరో వాహనం బోల్తాపడిన ఘటనలో డ్రైవర్‌కు గాయాలైన ఘటన సోమవారం చోటు చేసుకున్నది. అడ్డాకుల ఎస్సై మాధవరెడ్డి కథనం మేరకు బొలేరో వాహనంలో మామిడి పండ్లతో డ్రైవర్ జాకీర్ కర్ణాటక నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్నాడు. కాగా మార్గ మధ్యలో శాఖాపూర్ టోల్‌ప్లాజా దాటిన తర్వాత అదేవైపు నుంచి వస్తున్న మరో వాహనం ఢీ కొట్టడంతో బొలేరో వాహనం బోల్తా పడింది.

దీంతో డ్రైవర్ జాకీర్‌కు గాయాలుకాగా దవాఖానకు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

**బహిరంగ ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Gopal Nayak S/o Ramulu Nayak, age 31 years, Occ: Agri. R/o Mandipalli Kotha Thanda, Mandipalli Village, Dhanwada Mandal, Narayanpet Dist. **Applicant/ Borrower.** (1) Gopal Nayak S/o Ramulu Nayak, age 31 years, Occ: Agri., R/o Mandipalli kotha Thanda, Mandipalli Village, Dhanwada Mandal, Narayanpet Dist. (2) Mohan S/o Khemya nayak, age 21 years, Occ: Agri, R/o H.No.3-105, Mudugula Mallaiah Thanda, Ramakistaiahpalli, Dhanwada Mandal, Narayanpet Dist., (3) Bashu Nayak S/o Hanmya Nayak, age 41 years, Occ: agri, R/o Mudugula Mallaiah Thanda, Ramakistaiahpalli, Dhanwada Mandal, Narayanpet Dist., (4) Raju Nayak S/o Sevya Nayak, age 22 years, Occ: Agri, R/o Mudugula Mallaiah Thanda, Ramakistaiahpalli, Dhanwada Mandal, Narayanpet Dist. Co-Borrower/Prop. Owner గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

***SCHEDULE OF THE PROPERTY***

Residential open plot No.211, 212, 213 together admeasuring 755.32 Sq.yrds., out of Sy.No. 743/E situated at Marikal Vil.& Mndl., Narayanpet Dist. which is bounded as under : **East:** 20 Ft wide Road, **West:** 1 Ft. 6 Inch. Vendors land, **North:** Plot No.210, **South:** 20 Ft. wide Road.

**MALLIKARJUN** B.A, LL.B., Advocate,
1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742